ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:20.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మలేషియా ప్రధాని డాటో సెరీ అన్వర్ బిన్ ఇబ్రహీంతో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జ రుపుతారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు జరగుతాయని భావిస్తున్నారు.
2. భారత్-జపాన్ ల మధ్య రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఇరుదేశాల రక్షణ మంత్రులు న్యూఢిల్లీలో ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.
3. కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై హత్యాచారం ఘటన కేసును సుప్రీంకోర్టు ఈరోజు విచారణ చేపడుతుంది.
4. జమ్మూ కశ్మీర్ శాసనసభ మొదటి విడత ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఈరోజు నోటిఫికేషన్ విడుదల చేస్తుంది.

**MALAYSIA PM NEW :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మలేషియా ప్రధాని డాటో సెరీ అన్వర్ బిన్ ఇబ్రహీంతో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. చర్చల అనంతరం పలు ఒప్పందాలపై సంతకాలు జరగుతాయని భావిస్తున్నారు. ఈ మధ్యాహ్నం మలేషియా ప్రధానమంత్రి గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. అన్వర్ ఇబ్రహీం, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలుసుకుంటారు. విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్, మలేషియా ప్రధానమంత్రిని కలుసుకుంటారు. 3 రోజుల అధికార పర్యటన కోసం అన్వర్ గత రాత్రి న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆయనకు విమానశ్రాయంలో కేంద్రమంత్రి వి. సోమన్న స్వాగతం పలికారు. అన్వర్ ఇబ్రహీం మన దేశ పర్యటనకు రావడం ఇదే మొదటిసారి. భారత్- మలేషియాల మధ్య చరిత్రాత్మక, సామాజిక, సంస్కృతిక సంబంధాలు ఉన్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. 2015లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మలేషియా పర్యటన సందర్భంగా భారత్ తో ద్వైపాక్షిక సంబంధాలను విస్తృతమైన వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంపొందించారు. **(NSD)**

**INDIA-JAPAN :** భారతదేశం- జపాన్ లు ఈ రోజు న్యూఢిల్లీలో మం త్రుల స్థాయి చర్చలు జరుపుతాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ , జపాన్ రక్షణ మంత్రి కిహారా మినోరు , ఆ దేశ విదేశాంగ మంత్రి యోకో కమికావా ఈ సమావేశంలో పాల్గొంటారు. రాజ్‌నాథ్ సింగ్ , జపాన్ రక్షణ మంత్రి కిహారా మినోరు మధ్య ప్రత్యేక ద్వైపాక్షిక సమావేశం కూడా జరగుతుంది. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని వారు సమీక్షిస్తారు. అలాగే రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చే సేందుకు చర్యలు చేపడుతారు. ప్రాంతీయ , అంతర్జాతీయ సమస్యలపై కూడా వారు అభిప్రాయా లు పంచుకుంటారు. **(NSD)**

**PM TOUR :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి 3 రోజుల పాటు పోలాండ్ , ఉక్రెయిన్ లలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా నిన్న న్యూఢిల్లీలో విదేశాంగ శాఖ పశ్చిమ దేశాల విభాగం కార్యదర్శి తన్మేలాల్ విలేకర్లతో మాట్లాడుతూ... 45 ఏళ్ల

తర్వాత భారత ప్రధానమంత్రి పోలాండ్ లో చరిత్రాత్మక పర్యటన చేపట్టనున్నారని అన్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పర్యటన జరగనుందని తన్మేలాల్ తెలియజేశారు. వార్సాలో నరేంద్రమోదీకి సంప్రదాయబద్ధంగా స్వాగతం లభిస్తుందని పోలాండ్ ప్రధానమంత్రి డొనాల్డ్ టస్క్ తోనూ, దేశాధ్యక్షుడు అంద్రెజ్ డూడతోనూ ఆయన చర్చలు జరుపుతారని తెలిపారు. అలాగే ప్రవాస భారత సమాజంతోనూ వార్సాలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలతోనూ మోదీ సమావేశమవుతారు. జామ్ నగర్, కొల్లపూర్ తో ప్రత్యేక అనుబంధం ఉన్న పోలాండ్ లోని స్మారక కేంద్రాలను నరేంద్ర మోదీ సందర్శిస్తారు. కాగా ప్రధానమంత్రి ఈ నెల 23 నుంచి ఉక్రెయిన్ లో పర్యటిస్తారు. ఆ దేశాధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ ఆహ్వానం మేరకు నరేంద్రమోదీ ఈ పర్యటన చేపడుతున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడిన దగ్గర నుంచి 30 ఏళ్లకుపైగా విరామం తర్వాత భారత ప్రధానమంత్రి ఒకరు ఆ దేశంలో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరుదేశాల ప్రభుత్వ అధినేతల మధ్య ఉన్నతాస్థాయి సంప్రదింపులు జరిగాక ఈ పర్యటన జరగనుంది. **(NSD)**

**KOLKATHA SUPREEME :** కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై హత్యాచారం ఘటన కేసును సుప్రీంకోర్టు ఈరోజు విచారిస్తుంది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసు విచా రణ చేపడుతుంది . దేశాన్ని దిగ్భ్రాంతికి , వైద్యరంగాన్ని గందరగోళంలో పడేసిన ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఇప్పటికే ఈ కేసును విచారించిన కోల్ కత్తా హైకోర్టు .. కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి అప్పగించిన సంగతి తెలిసిందే. బాధితురాలి తల్లిదండ్రులు, ఇతర వైద్యులు, కోల్ కత్తా పోలీసుల దర్యాప్తు పట్ల అసంతృప్తి చెందడంతో ఈ కేసుపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. **(NSD)**

**JAMMU NOTIFICATION :** జమ్మూ కశ్మీర్ శాసనసభ మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ ఈరోజు విడుదల అవుతుంది. అనంత్‌నాగ్, షోపియాన్, కుల్గాం, రాంబన్, కిష్త్వార్, దోడా జిల్లాల్లోని 24 అసెంబ్లీ నియోజకవర్గాలకు తొలి దశలో పోలింగ్ జ రుగుతుంది. మొదటి విడతకు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈనెల 27 చివరి తేదీ. నామినేషన్ల పరిశీలన మరుసటి రోజు జరుగుతుంది. నామినేషన్ ఉపసంహరణకు ఈ నెల 30 తుది గడువు. పోలింగ్ వచ్చే నెల అంటే సెప్టెంబర్ 18న నిర్వహిస్తారు. కేంద్ర పాలిత ప్రాంతంలోని ఓటర్ల జాబితాను ఈరోజు విడుదల చేసే అవకాశం ఉంది. జాబితాలో దాదాపు 90 లక్షల వరకు ఓటర్లు ఉంటారని భావిస్తున్నారు. మొత్తం 90 శాసనసభ నియోజకవర్గాల్లో 74 జనరల్, ఎస్సీ అభ్యర్థులకు 7, ఎస్టీ అభ్యర్థులకు 9 సీట్లు రిజర్వ్ చేయబడ్డాయి. **(NSD)**

**PM MAN KI BAT :** ఈ నెల 25న ఆకాశవాణిలో మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తన మనస్సులోని ఆలోచనలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకుంటారు. ఇది ప్రతి నెల ప్రసారమయ్యే మన్ కీ బాత్ కార్యక్రమంలో 113వ సంచిక. ప్రజలు 1800-11-7800 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి తమ ఆలోచనలు, సూచనలను రికార్డ్ చేయవచ్చు. **(NSD)**

**WEATHER :** రానున్న 3 రోజుల్లో దేశంలోని వాయువ్య , పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రేపటి వరకు దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈనెల 23 వరకు జమ్మూ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలు ఆ శాఖ పేర్కొంది. **(NSD)**

**TELANGANA-RAINS :** ఇక తెలంగాణలోని హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఈ తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. **(DESK)**

**CHINA-FACTORY EXPLOSION :** చైనాలో జరిగిన ఒక పేలుడులో ముగ్గురు చనిపోగా, అనేకమంది జాడ తెలియకుండాపోయింది. నింషియా హ్యూ స్వయంప్రతిపత్తి ప్రాంతంలో ఈ పేలుడు జరిగిందని స్థానిక అధికారులు తెలిపారు. నింగ్ డంగ్ ఇంధన రసాయన పారిశ్రామిక ప్రాంతంలోని ఒక మెటిరీయల్ కంపెనీ వర్క్ షాపులో ఈ సంఘటన జరిగింది. ఈ పేలుడుకి కారణంగా ఇంకా తెలియరాలేదు. **(NSD)**

**MALAYSIA PM NEW :** Prime Minister Narendra Modi will hold bilateral discussions with his Malaysian counterpart Dato' Seri Anwar bin Ibrahim in New Delhi today. Several agreements are expected to be signed after the talks. Mr Ibrahim arrived in New Delhi yesterday on a three day State Visit to India. Union Minister of State for Jal Shakti and Railways V Somanna recieved him at the airport. This is the first visit of Mr Ibrahim as the Prime Minister of Malaysia. The visiting dignitary will visit Raj Ghat to pay tribute to Mahatma Gandhi and after that there will be bilateral discussions between the two countries. Prime Minister Narendra Modi will host a luncheon in the honour of his Malaysian counterpart. Mr Ibrahim is scheduled to call on President Droupadi Murmu at Rashtrapati Bhavan in the evening.

**INDIA-JAPAN :** India and Japan will hold 2+2 Ministerial Dialogue in New Delhi this evening. Defence Minister Rajnath Singh and External Affairs Minister Dr S Jaishankar, Japanese Minister of Defense Kihara Minoru and Minister of Foreign Affairs Ms Yoko Kamikawa will take part in the meeting. On the sidelines of the 2+2 dialogue, a bilateral meeting is scheduled between Mr Rajnath Singh and his Japanese counterpart. During the bilateral talks and 2+2 meeting, the Ministers will review the bilateral cooperation and explore new initiatives to further strengthen the engagements between the two countries. They will also exchange views on regional and global issues of mutual interest. The Defence Ministry said, India and Japan share 'Special Strategic and Global Partnership' based on the shared values of democracy, freedom and rule of law. The meeting will further deepen defence cooperation and bring greater depth to the Special Strategic and Global Partnership between the two countries.

**KOLKATHA SUPREEME :** Supreme Court will hear today a case related to rape and murder of a resident doctor in Kolkata recently. A three-judge bench comprising Chief Justice of India DY Chandrachud and Justices JB Pardiwala and Manoj Misra will hear the matter pertaining to the rape and murder of the doctor of West Bengal government-run RG Kar Medical College and Hospital. The apex court has taken suo motu cognizance of the matter, which has shocked the country and thrown the medical fraternity in a turmoil. The case is already being heard by the Calcutta High Court, which ordered that the probe be transferred to the Central Bureau of Investigation (CBI). The case went to the High Court after the woman's parents, and a few others, unhappy with the police investigation, filed a petiotion.

**JAMMU NOTIFICATION :** The notification for the first phase of Assembly elections in Jammu and Kashmir will be issued today. Twenty-four Assembly constituencies in Anantnag, Shopian, Kulgam, Ramban, Kishtwar, and Doda districts will go to the polls in this phase. The last date for filing nominations for this phase is 27th of August. The scrutiny of nominations will take place the next day. The last date for withdrawal of candidatures is 30th August, and polling will be held on 18th September. The final electoral rolls for the Assembly elections in the Union Territory are likely to be issued today, with the number of voters expected to be close to 90 lakhs. The lists, detailing areas and electorates, will be of particular significance this time, as the boundaries of many assembly constituencies have been changed following the delimitation exercise and the increase in the

number of assembly seats from 83 to 90. Out of 90 these Assembly constituencies, 74 are general, 7 are reserved for SC candidates, and 9 are reserved for ST candidates.

**PM MAN KI BAT :** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashwani on 25th of this month. It will be the $113^{th}$ episode of the monthly radio programme. People can submit their ideas and suggestions for the upcoming programme through the toll free number 1800-11-7800.

**WEATHER :** India Meteorological Department (IMD) has forecasted heavy rainfall over the Northwest, West, East, and Central parts of the country over the next 3 days. Heavy rain has also been estimated for the South Peninsular region till tomorrow. The weather agency predicted heavy rainfall over Jammu, Himachal Pradesh, Uttarakhand, Uttar Pradesh till 23rd August.

**PM-POLAND UKRAINE VISIT :** Prime Minister Narendra Modi will be on a three day visit to Poland and Ukraine from Wednesday. Briefing media in New Delhi this evening, Secretary (West) in Ministry of External Affairs Tanmay Lal said, it is a landmark visit as the Prime Minister of India is visiting Poland after 45 years. He said, the visit is taking place at a time when both nations are marking the 70th anniversary of the establishment of diplomatic relations. The Secretary said, in Warsaw, Mr Modi will be accorded a ceremonial welcome. He said, Mr Modi will hold talks with his Polish counterpart Donald Tusk and will call on President Andrzej Duda. The Prime Minister will also interact with the Indian community, business leaders and prominent Indologists in Warsaw. Mr Modi will also visit memorials that commemorate the special relation of Poland with Jamnagar and Kolhapur. Mr Lal said, Prime Minister Narendra Modi will undertake an official visit to Ukraine on 23rd of this month on the invitation of Ukrainian President Volodymyr Zelenskyy. He said, it is also a landmark and a historic visit since this will be the first time an Indian Prime Minister will be visiting Ukraine in more than 30 years since the diplomatic relations were established. The visit will build upon the recent high-level interactions between both the leaders.Later replying to a media query on Russia-Ukraine conflict, Mr Lal said, India has maintained a very clear and consistent position that diplomacy and dialogue can resolve the conflict and can lead to enduring peace, so dialogue is absolutely essential. He said, lasting peace can only be achieved through options that are acceptable to both parties and it can only be a negotiated settlement. He said, India continues to engage with all stakeholders. The Secretary said, Prime Minister Modi had conversations with leaders of both Russia and Ukraine. Mr Lal stated that India is willing to provide all possible support and contribution required to help find peaceful solutions to this complex issue.

**CHINA-FACTORY EXPLOSION :** In China, three people were killed and two others remained missing following an explosion at a workshop in Ningxia Hui Autonomous Region today. According to local authorities, the incident took place this afternoon at a workshop of a new material company located at Ningdong Energy Chemical Industry Base. They said, the cause of the accident is currently under investigation.